## మధిరలో టీఎన్జీఓస్ కార్యదర్శి

# ఆర్‌వీఎస్ సాగర్ పర్యటన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ కార్యదర్శి సాగర్ శనివారం మధిరకు విచ్చేసిన సందర్భంగా మధిర టీఎన్జీవోస్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శి ల ఆధ్వర్యంలో సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన హౌసింగ్ సొసైటీ సంఘ కార్యక్రమాల గురించి సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సభ్యుల సందేహాలకు సమాధానం తెలిపినారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లారెడ్డి, లక్ష్మణరావు, చంద్రన్న గౌడ్, ప్రసాద్, అశోక్, మనోహర, మార్గరేట్, రజిత, శైలజ, మోక్షరాణి తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణి జ్యూయలర్స్‌లో

# ఘనంగా డాక్టర్స్ డే



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

డాక్టర్స్ డే సందర్భంగా కళ్యాణి జ్యువెలరీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేస్తున్న క్యూర్ ఎమర్జెన్సీ హాస్పిటల్ ఎండీ జనరల్ మెడిసిన్ డా.రామకృష్ణ మేనేజ్మెంట్ వై పాషా తదితర డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యూర్ హాస్పిటల్ ఎండీ పాషా, జనరల్ మెడిసిన్ వైద్యులు డా.రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో వైద్యుల వృత్తి అత్యంత కీలకమైందన్నారు. దేవుడు మనిషికి జీవం పోస్తే ఆ ప్రాణాన్ని నిలిపే ఒకే ఒక్క మనిషి వైద్యుడేనన్నారు. వైద్యుడు, సైన్స్ లేకుండా సమాజాన్ని ఊహించుకోలేమన్నారు. అందుకే వైద్యులను ప్రతీ ఒక్కరం గౌరవిద్దామని అన్నారు. వారి సేవలను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా గుర్తుచేసుకుంటూ వారిని సత్కరించడం గొప్ప విషయ మన్నారు. వైద్యోనారయణో హరి అన్నట్టుగా వైద్యులు దేవునితో సమానమన్న గొప్ప విషయాన్ని ప్రతీ ఒక్కరం గుర్తుచేసుకుందామని పాషా తెలిపారు.